# శోకాలం

వాణీప్రియ



"అమ్మా..."

"ఆc రావే, నిన్నంతా..."

"అమ్మా, జల్దీ బాసాన్నెమ్మి. నేబోవాలి"

"మళ్ళీ ఎక్కడికే? ఈ మధ్య బొత్తిగా మహారాణిలా చేస్తున్నావ్! నిన్నంతా రానేలేదు. ఇవ్వాళ గుర్రమెక్కి వచ్చావ్?"

"మళ్ళేంజేయమంటివి? నిన్నమాయింటికాడ ఎవ్వరూ లేకుండ్రి, నా బిడ్డ కననీకి వచ్చింది ఇప్పుడు దానికి ఏమి, ఆడనే వుండిపోయినా!"

"నిన్న సరే, ఇవాళ ఏమాయె? రోజూ ఇలా చేస్తే నేనేంచావాలి? తెల్లారితే పండగ. ఇల్లు తుడవాలి, ముగ్గులు దంచీయాలి.. ఇంకా ఎన్నో!"

"అమ్మా, అమ్మ, ఇయ్యాల తుద్వ, నే బోవాల. జల్దీబోవాల, అందుకే పొద్దుగల వచ్చిండ, మా వోళ్ళంతా "సుజాత" సిన్మాకి పోతుండ్రు, పదకొండు గంటలకంతా తేటరు కాడికి రమ్మని సెప్పిండు"

"బాగుంది నీ వరస! నీ సినిమా కోసం ఇక్కడ పనులన్నీ వదిలిపెట్టి పోతావటే! నేను ఎన్ని పనులు చూసుకోను? అదంతా కుదరదు ... ఇవ్వాళ ఇల్లు తుడవ్వాల్సిందే, తెల్లారితే పండగ"

"గట్లంటెట్లమ్మా! ఆ సుజాత సావా దివాలాయె వచ్చి, పోతుందంటుండ్రు-నేపోవాలె."

'అదంతా కుదరదు, నీ పనులన్నీ అయ్యాకే బయలుదేరు."

"ఏందమ్మా, నేం మనుషులం కాదా? మాకీ ఖామిషుండదా! ఏం! మీరు మొన్న అవతలమొన్న సిన్మాకి నన్నింటికాడ బెట్టి పోలా? నేనుండలా మీరొచ్చేదాకా? నందెకొచ్చి ఇల్లు తుడిచిపో."

"సరే మాటలు నేర్చావ్! కాని సాయంత్రం వాకు పనిచేసి పెట్టాలి."

"నే సెప్తున్నాగా, వేసేపో!"

* * *

"మల్లమ్మా,"

"అమ్మ, వస్తుండా"

"అదేమిటే? నే ఆరవేసిన చీర అలా మడుస్తున్నావ్! నేను మడిలో వేసుంటే!"

"నాకేం ఎర్కమ్మా! గాలికి చీర ఎగిరి ఆడ సెత కుండిలో పడ్తుంటే పట్టుకుని మడుస్తుండా."

"బాగుంది? నీవు ముట్టుకున్న చీర నేను కట్టుకోవాలిటే! ఆ కొళాయి కింద పడేసి తడుపు, మళ్ళీ ఆరేసుకుంటాను"

"ఏమయిందమ్మా! నేనూ ఇప్పుడే తానం సేసిన, ఉతికిన సీరె కట్టుకున్నా ఇప్పుడు నీ సీరె తడుపుతే ఆయన్నా? మబ్బులు సూడు ఎట్లొస్తున్నాయో!"

"సరేలే, అలా పెట్టు. ఇంద ఈ పచ్చడి తీసుకో."

* * *

"నేను ఇయ్యాల పన్లోకి రానమ్మా."

"మళ్ళీ ఏమిటే నీగోల! వారంలో మూడవసారి, నీవు ఎగ్గొట్టడం!"

"నేనేం జేతు? నా బిడ్డకి నొప్పులొచ్చినయ్! దావఖానకి తోలుకు పోవాలె మూడవ రోజు ఆపరేషను సేస్కుంటుందట! దానికి ఎవరు సేస్తారు సెప్పమ్మా?"

"నీ పెద్దకూతురు ఏంచేస్తుందే? ఉంది కదా ఇంట్లో!"

"అదెట్ల సేస్తది? బీడీలు కడ్తది! దాని మొగుడి శాకిరీ సేస్తది! బీడీలు కట్టకుంటే రోజుకి రెండురూపాయలు నుకాన వుద్ది. దావఖానలో నేనే ఉండాల."

"ఇక్కడెట్టావే...? నేనెలా పనిమనుష్యేది? పిల్లం మ్యాకపూటకి అన్నం వండాలా! సమయానికి నీళ్లు లేకపోతే ఎలా చావను!"

"ఎల్లుండి చెప్తామ్మా. నేనేం పూర్కనే రాకుంటినా! ఇప్పుడు ఏమున్నది ఎల్లుండి, నాల్దినాలు ఎల్లుండి పిస్కొంద్రి."

* * *

"మల్లమ్మా"

"అమ్మ"

"ఇంద, నీ జీతం పట్టు"

"ఏంటమ్మా. ఏడ్రూపాయలు ఇస్తుంద్రు?"

"నీవు ఈ నెల మొత్తం ఏడుదినాలు పన్లోకి రాలేదు. అందుకని"

"అమ్మ గట్లంటివా? మీ ఇంటికే నేంటి, నీ ఇంటికీవోలె, అందరూగిట పట్టే మేమెట్ల బతకాలె?'

"మరి నీవెందుకి విడవాలి? నీ బదులుగ ఎవర్నైనా పెట్టకపోయావా?'

"ఎవర్నొస్తారమ్మా? నాశమ్మకి సేయమని సెప్పిన. దానికి ఈలగాదంది! బాన్సము, కాల్మొక్కుత, పిన్సల్ బట్టకు."

"అదంతా కుదరదు, అయ్యవచ్చి ఇవ్వమన్నారు, అయన్నే సాయంకాలం అడుగు రాదేముంది?'

# ఈ కాలం

'అయ్యవాడిగ్గే మొత్తం పైసల్డిస్కపోతా."

"నీ ఇష్టం."

* * *

"అయ్యా..."

"ఏమిటి మల్లమ్మా?"

"అయ్యా, మీరు మొన్న స్ట్రైకు సేసివారుంద! యాల?"

"అవా, మాకు జీతాలు ఎక్కించమని (హెచ్చించమని) బోనముల సరిగా ఇవ్వటం లేదని"

"ఎందుకయ్యా? మీకు మస్తుగా పైసలొస్తాయి గందా! మల్లయాల సేసివారు?"

'ఏం సరిపోతుంది మల్లమ్మా! పిల్లలను బతకాలా! పిల్లల మ్యాకలకి ఫీజులు కట్టాలా! ధరల మండిపోతున్నాయ్ చెక్కెర, కిరోసిన్‌కి హైరానై పోతూంది ధరల పెరిగి పోతూంటే ఏంచేయాలి, స్ట్రైకులు చేయక?"

"మల్లా, అల్లొస్తున్నారా?"

"వస్తాకోకేం చేస్తారు? మేం ఇక్కవాడు పని మానేస్తే వాళకు లక్షలు నష్టం వస్తుంది"

"అయ్య, మల్ల, మీరు అప్పుడప్పుడు సెలవు పెడుతుంటారుగందా, ఇందట్లనే మీకు వళ్లు బాగలేకపోతే పదిహేను దినాలు ఇంట నే వున్నారుగంద, అల్ల మీ జీతాల పట్టుకుంటారా?"

"ఎలా పట్టుకుంటారు? మాకు క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు, ఇంటిదైనా రోగం వస్తే దానికన్నమాట, ఎర్నడ్ లీవుల అమంటాయి మల్లమ్మా, దానికంతా జీతాలు పట్టుకోరు."

"అయ్యా, మల్ల, మేం పనిమనుసులం, పొద్దుగాల పని, మీరు సెప్పిన పనులన్నీ సేస్తాం, విసుగులేకుండ పొద్దుగూకేదాక ఈడనే పడుంటా మొన్న మీ పెద్దమ్మాయి వస్తే అవిడ పాపకి పదిహేనురోజులు పిల్ల పోతా, నేనేమయినా అడిగిండనా? మీరు ఏవేవో సెలవులు తీస్కుంటరు, మీకుమస్తుగా జీతాలు ఇస్తరు, అయినా పాల్లని మీరు స్ట్రైకు సేస్తారు, లొల్లిపెడ్తరు. మీకు యాటా బోనస్ ఇస్తరంట, అప్పుడప్పుడు పూర్లకు పోనీకి డబ్బులిస్తరంట మాకు మీరిచ్చేది నెలకు ముప్పయి రూపాయలు నామనోయాల వచ్చి పన్లోకి రాకుంటే పైసల పట్టిండ్రు. ఈనెల నా బిడ్డ కన్నది దానికి సేయనీకి నాల్దినాలు రాలె. ఓ రోజు పిస్మకి పోయిన, ఓ వాడు సుట్టాలొచ్చిండు మొత్తం ఏడు దినాలు రాలే నాకు అవుసరమై రాలే నేను ఒల్లొంగక రాకుంటినా దొర! ఇట్టా సేయకుండ్రి నాకు ఇంకా సిన్నపిల్లగాడుండడు, ఫీజు కట్టాలె బాలెంతకి సక్కెర కొనాలె, అయ్యా బాన్సను, పూర్తి జీతం ఇయ్యండి"

"ఆఁ నీ పొసుకూలా, ఇందుకేనా అంత ఆరా తీశావు? భలేదానివే! సరేలే, ఇంద ముప్పయి రూపాయలు."

"అయ్య దొర, కాల్మొక్కుతా..., మొన్న సీతాపతయ్యగారింట్ల నన్ను పనికి వుంటవా అనిండ్రు నెలకు ఎలభై రూపాయలు ఇస్తరంట.. కానీ నాన్నా దినాల్నించి ఈడ సేస్తున్న, ఇడ్వనన్న దొర..., నాకు జీతం సాలడంలేదయ్యా, ముప్పయిఅయిదు సేయండి మీర్జెప్పిన పన్జేస్త'

"ఇదొకటా, భలే జాణవు! సరేలే!!"

"అమ్మా, నే పోతుండా రేపు నాకు ధావతున్నది, తొట్లకు బోవాలె పొద్దుగల రాను, సందెకొస్త."

"కాలాయ తస్మై నమః"

ఆంధ్రపత్రిక (దినపత్రిక) పాఠకులకు

శుభవార్త!

ప్రముఖ రచయిత శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి వ్రాసిన నవల

సదువుకున్న మారాజులు

ఉగాది పండుగరోజు 5-4-1981 నుంచి ప్రతిరోజు సీరియల్‌గా వెలువడుతోందని మీకు తెలుసా? తప్పక చదవండి!